

10

## హైకోర్టు జడ్జి దృష్టికి మణుగూరు కోర్టు సమస్యలు..

ఓన్లీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమీక్షా సమావేశం నిమిత్తం కొత్తగూడెం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో జడ్జి జె. శ్రీనివాసరావును మణుగూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

19-9-2025

భద్రాద్రి కొత్తగూడెం



# బీసీ బంద్ సక్సెస్

సత్తుపల్లి మహా



### సత్తుపల్లి బంద్‌లో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి

- బంద్‌కు బిజెపి మినహా ఇతర పార్టీల మద్దతు
- ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో బంద్ విజయవంతం

బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌తో చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రాజకీయ పార్టీలు బంద్‌లో పాల్గొన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ దాఖలు చేసిన బిల్లును అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తిరస్కరించడానికి నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ బంద్ చేపట్టగా, కాంగ్రెస్ మద్దతు పలికింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.భారతీయ జనతా పార్టీ మినహా బి.ఆర్.ఎస్, వామపక్ష పార్టీలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి నిరసన చేపట్టారు.

08



## సిమెంట్ తక్కువ మోసం ఎక్కువ

- ప్రతిష్టాత్మక ఇంధిరమ్మ ఇల్లు పథకం పేరు చెడగొడుతున్న కేటుగాళ్లు
- నిర్మాణంలో లోపాలు, నాణ్యత సమస్యలు
- ప్రజల ఆగ్రహం - ప్రభుత్వ చర్యల డిమాండ్
- ప్రభుత్వ పథకం నాణ్యతపై ప్రజల్లో తీవ్ర విమర్శలు


09



08

## తీవ్రగాయాలు.. మాట్లాడలేని స్థితిలో గొర్రెల కాపరి

- యువకుడినితో మాట్లాడిన పోలీసులు
- వలస వచ్చిన గొర్రెల కాపరిపై దాడి
- ఖాళీగా ఉన్న పొలంలో గొర్రెలు మేతమేశాయని చితకబాదిన వ్యక్తి
- కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్



10

## దీపావళి బాంబుల దందా

దీపావళి అంటే దీపాల వెలుగులు, టపాసుల సందడి. కానీ ఈ సంబరం వెనుక వేల కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం, చట్టాలను తుంగలో తొక్కే చీకటి దందా దాగి ఉంది. ఈ టపాసుల దందాలో తయారీ కేంద్రాల నుంచి మన వీధుల వరకు అడుగడుగునా అక్రమాలు, విష రసాయనాల వాడకం, పన్ను ఎగవేతలు, కళ్లు చెదిరే డిస్కౌంట్ పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయి.

FOLLOW: @ANNTELUGU
19-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటూ అశ్వారావుపేటలో బంద్



**అశ్వారావుపేట, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలంటూ బీసీ జేఏసీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం వ్యాప్తంగా శనివారం బంద్ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాక్‌వర్డ్ క్లాస్‌లకు రిజర్వేషన్లు నిలిపివేస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు నిరసనగా ఈ బంద్ జరిగింది. ఈ బంద్‌లో వివిధ రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థలు, బీసీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. అశ్వారావుపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు, షాపులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి. రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## ప్రజాస్వామ్యానికి విరుద్ధం

నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బంద్‌లో పాల్గొని బీసీ రిజర్వేషన్ల రద్దు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు. బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్లు తిరిగి అమలులోకి రావాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ బంద్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి, న్యాయవ్యవస్థకు బీసీ కోటా ప్రాముఖ్యతపై బలమైన సందేశం వెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. బీసీ బిల్లును ఆమోదించే విషయంలో ప్రధాన మంత్రి, రాష్ట్రపతితో చర్చించాలని ఆయన భారతీయ జనతా పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.





# నవ లిమిటెడ్‌కు రోటరీ ఇండియా నేషనల్ సిఎస్ఆర్ అవార్డ్స్




**కొత్తగూడెం టౌన్, మహా:** రోటరీ ఇండియా నేషనల్ సి ఎస్ ఆర్ 2025 సదరన్ రీజియన్ అవార్డ్స్ పాల్వంచ నవ లిమిటెడ్ పరిశ్రమ దక్కించుకుంది. ఇందుకు సంబంధించిన ప్రకటనను శనివారం యాజమాన్యం విడుదల చేసింది. ఈ నెల 17న బెంగళూరులో చాంచారి పెవలియన్ వేదికగా జరిగిన రోటరీ ఇండియా నేషనల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 సదరన్ రీజియన్ కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డును ముఖ్యఅతిథి ప్రెసిడెంట్ ఫిక్కీ ఉమా రెడ్డి చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు ప్రెసిడెంట్ యూనిట్ హెడ్ రేర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్ బాబు, కంపెనీ సెక్రటరీ అండ్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.రాజు, జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజీఎం ప్రసాద్ అందుకున్నారు. ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు ఇతర కార్యక్రమాలు ద్వారా సామాజిక అభివృద్ధికి 'నవ లిమిటెడ్' చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని వైస్ ప్రెసిడెంట్ యూనిట్ హెడ్ తెలంగాణ ఆపరేషన్స్ రేర్ అడ్మిరల్ ఎల్.వి శరత్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ రోటరీ ఇంటర్నేషనల్ ఎఫ్ ఎల్ టి ఎల్ టి ఆర్ టి ఎన్ కే.పి నగేష్, ప్రెసిడెంట్ పిక్కీ ఉమా రెడ్డి, డి.జి వినోద్ సరౌజి, పిడిజి ఆర్.టి.ఎన్ జితేంద్ర అనేజ, ఆర్.టి.ఎన్ రామ్ కుమార్ శేషు, ఆర్.టి.ఎన్ త్రివిక్రమ్ జోషి తదితరులు పాల్గొన్నారు.



# విభేదాల వలలో బీఆర్ఎస్ నాయకత్వం కోసం యుద్ధం

- నాయకత్వ పోరాటం - కేడర్‌లో నిరాశ, అనిశ్చితి వాతావరణం
- మండల అధ్యక్షుడి నియామకం లేకపోవడం - వ్యవస్థ స్థబ్ధం
- చర్యలు లేకపోవడం - కేడర్‌లో కోపం, విశ్వాస లోపం

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకలాపాలు అంతర్గత కలహాలతో దెబ్బతింటున్నాయి. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య ఆధిపత్య పోరు తీవ్రరూపం దాల్చడంతో పార్టీ శ్రేణుల్లో కలకలం రేగింది. నాయకత్వం కోసం జరుగుతున్న ఈ పోరు క్రమంగా పార్టీ పునాదులను దెబ్బతీస్తోందని కేడర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేటలో గత మూడు సంవత్సరాలుగా మండల అధ్యక్షుడి నియామకం జరగకపోవడంతో, పార్టీ వ్యవస్థ పూర్తిగా స్థబ్ధమైంది. గ్రామ స్థాయి కమిటీల పనితీరు నిలిచిపోయి, కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకొంది. నేతలు ఎవరికివారు తమ అనుచర వర్గాలను బలపరచుకునే ప్రయత్నమే చేస్తుండటంతో, పార్టీ ఐక్యత చీలికల దిశగా సాగుతోంది. ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల మధ్య కొనసాగుతున్న ఆధిపత్య పోరు, పార్టీ భవిష్యత్తుపై మబ్బులు కమ్మేస్తోంది. చిన్న విషయాలు కూడా పెద్ద విభేదాలుగా మారి, ఒకరినొకరు మింగే పరిస్థితి ఏర్పడిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక స్థాయిలో సమన్వయం లేకపోవడం వల్ల పార్టీ సమావేశాలు కూడా స్తబ్ధమైపోయాయి. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఇటీవల అశ్వారావుపేట పర్యటనలో ఈ విభేదాలపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, దానికి కొనసాగింపుగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం కేడర్‌లో అనేక సందేహాలకు దారితీసింది. నాయకులు ఒకరినొకరు ఎదుర్కొనేంతగా పార్టీని ఎవరు నడిపిస్తారు? అనే ప్రశ్న శ్రేణుల్లో గట్టిగా వినిపిస్తోంది.

## కేడర్‌లో పెరిగిన అసంతృప్తి

పార్టీ అధినేత కూతురు కవితపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే స్థాయిలో కఠిన వైఖరి ప్రదర్శించిన పార్టీ, అశ్వారావుపేటలో మాత్రం మౌనం పాటించడం కార్యకర్తల్లో ఆగ్రహానికి కారణమైంది. ఒకచోట కఠినంగా, మరోచోట మౌనం ఎందుకు? అనే ప్రశ్న ప్రతి శ్రేణిలో వినిపిస్తోంది. క్రమశిక్షణలో అసమానతే పార్టీపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని నేతలే వర్గాలుగా విడిపోయి చెబుతున్న పరిస్థితి ఏర్పడింది.

## బీఆర్ఎస్‌లో క్షీణిస్తున్న నమ్మకం

ఈ అంతర్గత విభేదాల ఫలితంగా, అశ్వారావుపేటలో ప్రత్యర్థి పార్టీలకు పరోక్ష లాభం కలుగుతోందని విశ్లేషకులు అంటున్నారు. బీఆర్ఎస్ కేడర్ చురుకుదనం కోల్పోవడం, నాయకత్వం అనిశ్చితంగా మారడం వల్ల ప్రజల్లో పార్టీపై నమ్మకం తగ్గిపోతోంది. ఒకప్పుడు అశ్వారావుపేట బీఆర్ఎస్‌కు దృఢమైన కోటగా ఉండగా, ఇప్పుడు అదే కోటలో చీలికలు చొరబడుతున్నాయనే వాస్తవం కేడర్‌ను కలవరపెడుతోంది. పార్టీ పునరుత్థానం కావాలంటే, క్రమశిక్షణతో పాటు నాయకత్వ సమన్వయం అత్యవసరమని శ్రేణులు సూచిస్తున్నాయి. మొత్తం మీద, అశ్వారావుపేట బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న ఆధిపత్య పోరు పార్టీ బలోపేతానికి కాకుండా బలహీనతకు దారి తీస్తోంది. చర్యలు లేకుండా మౌనం కొనసాగితే, విభేదాలే పార్టీ భవిష్యత్తును నిర్ణయించే ప్రమాదం ఉందని కేడర్ హెచ్చరిస్తోంది.

# బంద్ సక్సెస్

మణుగూరు, మహా: తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. తెల్లవారుజాము మూడు గంటల సమయంలో బీసీ జేఏసీ శ్రేణుల ఆధ్వర్యంలో మణుగూరు ఆర్టీసీ డిపో నుంచి మొదటి సర్వీస్ బస్సును కూడా డిపో నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. తెల్లవారుజాము నుంచే బీసీ జేఏసీ శ్రేణులు బైకులపై పట్టణంలో తిరుగుతూ టీ స్టాల్‌లను, ఇతర చిరు వ్యాపారాలను కొనసాగించవద్దని సూచించారు. బీసీ రిజర్వేషన్ హక్కు కోసం చేస్తున్న ఈ బందులో అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలతో పాటు వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కూడా పాల్గొన్నాయి. బీసీ జేఏసీ నాయకులతో పాటు వివిధ రాజకీయ పక్షాల స్థానిక నాయకులు పట్టణంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. పినపాక, కరకగూడెం మండలాల్లో కూడా బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా రాజకీయ పక్షాల నేతలు మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం చేయడమే ఈ బంద్ ఉద్దేశ్యమని, జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ప్రభుత్వ ధర్మం అని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ వర్గాలు సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. బీసీ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బీసీ సమాజ హక్కుల విషయంలో ఏకగ్రీవంగా ముందుకు సాగుతామని వారు అన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు బుర్ర సోమేశ్వర్ గౌడ్, జీవి, చంద్రమౌళి, రుద్ర నాగరాజు, గాండ్ల సురేష్, కంపా రవి, వలసలు రామారావు, పిరినాకి నవీన్, శివ సైదులు, కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, కోటి, కొట్టం నారాయణ దొర, మధుసూదన్, కమరునిస బేగం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, దుగ్యాల సుఖదాకార్, జంగం మోహన్ రావు, సత్రపల్లి సాంబశివరావు, నైనారపు నాగేశ్వరరావు, ఆర్. మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై సిహెచ్ నగేష్, పోలీస్ సిబ్బంది, ప్రత్యేక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.











## బూర్గంపాడు బీసీ బంద్ విజయవంతం

బూర్గంపాడు మహా : బూర్గంపాడు మండలంలో శనివారం చేపట్టిన బీసీ బందు విజయవంతమైంది. బూర్గంపాడు మండలంలో సంపూర్ణంగా ప్రజలు వ్యాపార స్తులు,హెూటల్ యజమానులు, బిసి 42 శాతం బీసీలకు ఇవ్వాల్సిందే అని సంపూర్ణంగా బంద్ కు మద్దతి చ్చారు.ప్రజానీకానికి, సిపిఎం బీసీ సంఘాలు అభినందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటే శ్వ ర్లు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్రం పరిధిలో ఉందని రాజ్యాంగంలోనే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే అధికారం కేంద్రానికి ఉందని ఆయన అన్నారు.గవర్నర్ ఆర్డినేన్స్ కు అను కూలమా వ్యతిరేకమా అని చెప్పకుండా ఆరు నెలలు దగ్గర ఉంచుకొని కేంద్రానికి పంపించా రని అది సరైన నిర్ణయం కాదని ఆయన అన్నా రు.రిజర్వేషన్లకు బిజెపి అడ్డుకుంటుందని అం దుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఢిల్లీలో అఖిలపక్ష బీసీ సంఘాలతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని,రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు విష యం లో కాంగ్రెస్ ప్రభుత్వం కులంగాణ సర్వే చేసి స్పష్టంగా బీసీ రిజర్వేషన్ 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీలో ఎమ్మెల్యేలతో తీర్మానం చేసిందని, తీర్మాన ఫైలు గవర్నర్కు పంపిస్తే ప్రయోజనం లేదని, కేంద్రంలో బిజెపి బిసి 42 శాతం రిజ ర్వేషన్ అడ్డుకోవడం సరైంది కాదని ఆయన అన్నారు. అదేవిధంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు దాసరి సాంబ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బయ్యా రాము, కను క వెంకటేష్ ,రాయల వెంకటేశ్వర్లు ,శాఖ కార్య దర్శి ప్రతాప్, చిప్పరాజు బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు, బొల్లి రవి, తదితరులు పాల్గొ న్నారు.



# జూలూరుపాడులో బీసీ బంద్ విజయవంతం

జూలూరుపాడు, మహా: బీసీ సంఘాలు, అఖిలపక్ష పార్టీల మద్దతుతో చేపట్టిన రాష్ట్ర సంపూర్ణ బంద్ శనివారం జూలూ రుపాడు మండల కేంద్రంలో విజయవంతం అయింది. ఈ బందులో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వ్యాపార, వర్తక, వాణిజ్య సముదాయాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో బిజెపి మినహా అన్ని పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొని బిజెపికి వ్యతిరేకంగా నినదించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వమే అడ్డుకుంటుందని వారు ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్ ను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బీసీ బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సబ్ ఇన్ స్పెక్టర్ బి రవి తన సిబ్బందితో కలిసి పూర్తి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, అఖిలపక్షం పార్టీల ముఖ్య నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.











## బంద్ విజయవంతం

**నేలకొండపల్లి, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధక కోసం బీసీ సంఘాల పిలుపు లో భాగంగా శనివారం మండలం లో చేపట్టిన బంద్ విజజయవంతమైంది. మండల కేంద్రంలో పాటు, వివిధ గ్రామాలలో బీసీ సంఘాలు...వివిధ రాజకీయ పార్టీలు వేర్వేర్ గా నిరసన వ్యక్తం చేశారు. నేలకొండపల్లి లో చేపట్టిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, వివిధ పార్టీల నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, వున్నం బ్రహ్మయ్య, కోటి సైదారెడ్డి, కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం, పాగర్తి సుధాకర్, మల్లెల గోవిందరావు, కొండా హర్ష, మారిశెట్టి వెంకటేశ్వరరావు, రాయగూడెం లో కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యాక్షుడు బోయిన వేణు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## ఖమ్మంలో పౌర సమాచార చట్టంపై కలెక్టర్

**ఖమ్మం, మహా:** ఖమ్మం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస రావు ను శనివారం కలిశారు. సమావేశంలో సమాచార హక్కు చట్టం అమలు, 4(1)(బి) మరియు 6(1) నిబంధనల ప్రకారం పౌర సమాచార అధికారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, అలాగే జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తుల వేగవంతమైన పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించబడింది. ఈ భేటీ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్ధవంతంగా అమలు కాబట్టి ప్రజలకు మరింత సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోనున్నారని తెలిపారు.



## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మహా:** బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీసంఘం శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు.శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# బీసీ బంద్ సంపూర్ణం

**ముదిగొండ, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వర్తింప చేయుటకు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీసీ సంఘాల శనివారం నిర్వహించిన రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా ముదిగొండలో బంద్ సంపూర్ణంగా జరిగింది.బీసీ సంఘాల బంద్కు మద్దతుగా సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముదిగొండ ప్రధాన సెంటర్లో ఎర్రజెండాలతో నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరి విడనాడాలన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల అనుబంధ సంఘాలైన బీసీ సంఘాలు,బీసీ బంద్కు సంఘీభావంగా వేరువేరుగా ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం)




మండల నాయకులు టీఎస్ కళ్యాణ్,వేల్పుల భద్రయ్య,మంకెన దామోదర్,మందరపు వెంకన్న,ఇరుకు నాగేశ్వరరావు,గ్రామ నాయకులు కట్టకూరి ఉపేందర్,పుచ్చకాయల లక్ష్మయ్య, మెట్టెల సతీష్,బుర్ర ధర్మయ్య, కొండమీద సురేష్,బట్టు హనుమంతరావు,గంటల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, నాయకులు మహమ్మద్ అజ్గర్,పసుపులేటి దేవేంద్రం,పల్లపాటి కృష్ణ,ఉసికల రమేష్, చెరుకుపల్లి రాంబాబు,మీగడ శ్రీనివాస్ యాదవ్, కందుల బాలచందర్,మందరపు శ్రీనివాసరావు, మందరపు ఉపేందర్ రావు,నాయిని వీరనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకట్ గౌడ్,నాయకులు బంక మల్లయ్య,ఎస్కే ఖాజా, తోట ధర్మారావు,ధనియాకుల వీరస్వామి,మూల శ్రీనివాస్ గౌడ్,మరికంటి పాల్గొన్నారు.





## బీసీ రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీజేపీలకు లేదు

**కూసుమంచి, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై శనివారం జరిగిన తెలంగాణ బంద్ కార్యక్రమంలో కూసుమంచి మండల బీఆర్ఎస్ పార్టీ, సిపిఐఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ప్రజాపంథ, మాస్ లైన్, సిపిఐ, టిడిపి, బీసీ ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి దుకాణ సముదాయాలు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను మూసివేయించారు. తదనంతరం బస్టాండ్ సెంటర్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మహమ్మద్ ఆసిఫ్ పాషా( బిఆర్ఎస్), ఎడవెల్లి రమణారెడ్డి( సిపిఐఎం), బజ్జూరి వెంకటరామిరెడ్డి, ఐ వెంకన్న( న్యూ డెమోక్రసీ), శీలం రామకృష్ణ (బీసీ సంఘం) బారి మల్సూరు( యాదవ సంఘం), ఆజాద్( మాస్ లైన్), నలగాటి రామనాథం( టిడిపి), మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ బిజెపిల వైఖరిని విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ లు పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొనడం బీసీలను మభ్య పెట్టడమే, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తరహా బీసీ రిజర్వేషన్లపై ముందుకు వెళ్లకపోవడం బిజెపి వైఖరి తేటతెల్లమవుతుంది. అసెంబ్లీ, కౌన్సిల్ లలో బిల్లులు పాస్ చేసి కేంద్రంపై కొట్లాడకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు వెళ్లకుండా ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుంది అఖిలపక్షాలు ముందున్నా ఢిల్లీలో పోరాటానికి కాంగ్రెస్ పార్టీ ముందుకు రాకపోవడం కాంగ్రెస్ వైఖరికి నిదర్శనం. ఈ రెండు జాతీయ పార్టీలు బీసీ లను వంచిస్తున్నాయని. కాంగ్రెస్ బిజెపిలు దొందు దొందేనని, బీసీ రిజర్వేషన్ల పెంపు పై వీటికి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు.





మహా పత్రిక
ANN తెలుగు

## బీసీలకు 42% రిజర్వేషన్ సాధనలో

# వెనకడుగు లేదు

### సత్తుపల్లిలో బైక్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల

### సత్తుపల్లిలో అఖిలపక్షం ఐక్య గళం!



**సత్తుపల్లి, మహా:** బీసీలకు రాజ్యాంగ హక్కులు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లిలో నిర్వహించిన బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ, "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కేవలం రాజకీయ నిర్ణయం కాదు. అది రాజ్యాంగబద్ధమైన న్యాయం. ఈ హక్కు సాధించేవరకు వెనకడుగు అనే మాటే లేదు," అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ 'కన్యాకుమారి టూ కాశ్మీర్' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తుమ్మల వివరించారు. "తెలంగాణలో బీసీ సర్వే చరిత్రాత్మక అడుగు. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు. అయితే రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్, రాష్ట్రపతి బీసీ రిజర్వేషన్ బిల్లును పెండింగులో ఉంచడం తీవ్రంగా ఖండించారు. "గుజరాత్‌లో రాజ్యాంగ సవరణతో బీసీ వర్గానికి చెందిన మోడీ ప్రధానమంత్రిగా కొనసాగుతున్నప్పుడు, తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం," అని తుమ్మల ఘాటుగా విమర్శించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, "కేంద్రంలో ఒక విధంగా, రాష్ట్రంలో మరో విధంగా వ్యవహరించడం బీజేపీకి తగదు. బీసీ రిజర్వేషన్ విషయంలో దొంద వైఖరిని విడనాడాలి," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "బీసీ బంద్ కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలి. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎల్లప్పుడూ ముందు ఉంటుంది. రాహుల్ గాంధీ ఆశయ సాధన దిశగా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి చరిత్రలో నిలిచిపోతుంది," అని ఆమె పేర్కొన్నారు. బైక్ ర్యాలీకి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ మట్టా దయానంద్, బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణ వరవు శ్రీనివాసరావు, అఖిలపక్ష నాయకులు హాజరయ్యారు.



## టేకులపల్లి మండలంలో బీసీల రాష్ట్ర బంద్ సంపూర్ణం





**టేకులపల్లి - మహా:** 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం తలపెట్టిన బీసీల రాష్ట్రా బంద్ టేకులపల్లి మండలంలో శనివారం ఉదయం నుంచి బీసీ సంఘాల నాయకులు బంద్‌ను విజయ వంతం చేసేందుకు వ్యాపార వాణిజ్య సంస్థలను , విద్యాసంస్థలు మూసివే యించారు. టేకులపల్లి మండలంలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ చేశారు. బీసీ ఐక్యవేదిక నాయకులు బీసీల రాష్ట్ర బంద్ ను నిరసన ర్యాలీను టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుంచి బోడ్ క్రాస్ రోడ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.....బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జారీ చేసిన జీఓ నంబర్ 9ని సుప్రీంకోర్టు, హైకోర్టులు కొట్టివేయడం ప్రజా వ్యతిరేకమని, అభివృద్ధి నిరోధకమని, వెనుకబడిన వర్గాలను ఇంకా వెనక్కి నెట్టేసేదిగా ఉన్న ఈ తీర్పులను తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలిపారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించే అంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు. బిసి రిజర్వేషన్ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, బేతంపూడి సోసైటి చైర్మన్ లక్కినేని సురేందర్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్,సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బానోత్ ఊక్లా, కల్తి వెంకటేశ్వర్లు, జరుపుల సుందర్, హర్యా బీఆర్ఎస్ నాయకుల బొమ్మెర్ల వరప్రసాద్. బోడ బాలు, చీమల సత్యనారాయణ, ఆమెడ రేణుక, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్, ఈది గణేష్, బండ్ల రజిని, బీజేపీ నాయకులు తేజవత్ శంభు, రవి రాథోడ్, సీపీఐ మండల కార్యదర్శి రాంచందర్ పెద్దలు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌లో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు



**ఖమ్మం సిటీ, మహా:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా ఖమ్మం పాత బస్టాండ్ దగ్గర అఖిలపక్ష పార్టీ ర్యాలీలో పాల్గొన్నారు. సలహాదారు నరేందర్ , అధ్యక్షుడు ఉపేంద్ర ప్రెసిడెంట్ కిషన్ సెక్రటరీ జానీ ఉపాధ్యక్షులు రహీం కృష్ణ జాన్ సెక్రెటరీ చారి , గిరి ఈసీ మెంబర్స్ నరసింహారావు భద్రం , రామ్మూర్తి , పింటూ , హనుమంతు , వడ్లకొండ శీను , శ్రీకాంత్ , దిలీప్ , ఇమ్ముడు స్వామి, సైదులు , వెంపటి వెంకటేశ్వర్లు , పాషా , గంగరాజు మొదలగు యూనిట్ సభ్యులు అత్యధికంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బిసి బిల్ ఆమోదించే వరకు పోరాటం ఆగదు

**దమ్మపేట, మహా :** రాష్ట్ర వ్యాప్తంగా బి.సి. జెఏసి ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రం లో బంద్ విజయవంతంగా ముగిసింది. అఖిల పక్ష పార్టీలు సిపిఐ ,సిపిఎం ,బిఆర్ ఎస్ ,టిడిపి తదితర అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలిపాయి. వ్యాపార వర్గాలు పూర్తిగా దుకాణాలు బంద్ చేసి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బిసి ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమైన బిసి ల రిజర్వేషన్ ప్రక్రియ చట్ట సభల్లో ఆమోదం పొందినప్పటికీ పూర్తి స్థాయిలో అది అమలుకు నోచూకోలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా చేయని సాహసం రాహుల్ గాంధి నాయకత్వంలో ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారన్నారు. కుల గణన ద్వారా బిసి లెక్కలు తేల్చి చెప్పి వారికి న్యాయబద్దంగా రాజకీయాలలో ,సామాజిక విద్యా ,వైద్య రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన ఘనత రేవంత్ సర్కార్ కే దక్కుతుందన్నారు. అందుకు అన్ని పక్షాల నాయకులు ఆమోదం తెలిపారని , గవర్నర్ ఆమోదం కోసం పంపినప్పుడు కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకున్నాయన్నారు. చివరికి కోర్టులు ,తీర్పులు అంటూ వాయిదాలు వేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతున్న విషయం విజ్ఞాన వంతులైన బిసి లకు తెలియనదేమీ కాదన్నారు. ఏది ఏమైనప్పటికీ బిసి లకు రిజర్వేషన్ ల విషయంలో తగు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో మండల బిసి నాయకులు ,వివిద కులాలకు చెందిన అద్యక్షులు ,కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి



**ఖమ్మం,మహా:** వైద్య వృత్తి పవిత్రమైనదని, రోగుల పట్ల సేవా భావాన్ని వైద్యులు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో శనివారం నిర్వహించిన 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మం జూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాల కు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరి గిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు.

## ప్రజాపాలనలో సామాజిక న్యాయం: వైరా ఎమ్మెల్యే

### అప్పాయిగూడెం జీపీ భవన శంకుస్థాపన

**కారేపల్లి, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలోని సామాజిక న్యాయం జరుగుతుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ అన్నారు. శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ. 20 లక్షలతో నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనం వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టారన్నారు. దానిని ఆమోదించకుండా బిజెపి ప్రభుత్వ ద్వంద వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పేదల అభివృద్ధి లక్ష్యంగా పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతుందని, విడతల వారిగా పేదలందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందన్నారు. ఖరీఫ్ లో రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. దానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అప్పాయిగూడెం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం చేసిన దాతలను వైరా ఎమ్మెల్యే సన్మానించారు. పంచాయతీకి మూడు గుంటల స్థలాన్ని దాతలు రమేష్ చంద్రగుప్త ను వైరా ఎమ్మెల్యే శాలవతో సన్మానించారు. దాతల దాతృత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ అనంతుల రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, డిఈ కరుణాకర్ రెడ్డి రాజశేఖర్ కాంగ్రెస్ నాయకులు మంజుల,బానోత్ రామ్మూర్తి, బానోత్ దేవ్లా నాయక్, తలారి చంద్ర ప్రకాష్,ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాప్, ధారావత్ వినోద్, గుగులోత్ బీముడు, మల్లెల ఖనాగేశ్వరరావు, ధారావత్ హేమలత, మాలోత్ బావుసింగ్,భద్రు నాయక్, ఆంగోత్ మాతృ నాయక్, సంతోష్, హర్ష, మేదరి రాజా,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అప్రజాస్వామికం

- పోలీసుల సమక్షంలో దాడి జరగడం శోచనీయం
- రౌడీ మూకలపై తక్షణ చర్య తీసుకోవాలి
- మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, మహా:** సత్తుపల్లిలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలు శాంతంగా కూర్చుని ప్రజల సహకారంతో ర్యాలీని నిర్వహిస్తుండగా, అకస్మాత్తుగా కాంగ్రెస్ గుండాలు దాడికి దిగడం అప్రజాస్వామికం. ఇది శాంతి, భద్రతకు సవాల్" అని ఖమ్మం బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సత్తుపల్లిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు, మండలాధ్యక్షులు, కార్యకర్తలపై దాడికి పాల్పడిన వర్గాల్లో గాదె చెన్నారావు, ఎస్.కే. ఖలీల్, అరవపల్లి సందీప్ గౌడ్, మహమ్మద్ కమల్ పాషా, తమ్మిశెట్టి గణేష్, తోట రాజేష్ సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. వారు కాలితో కొట్టి, కూర్చోని గుద్దుతూ, తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. రెండోసారి ఇలాంటి దాడి చోటు చేసుకోవడం భయానక పరిస్థితిని సృష్టించిందని, స్థానిక శాంతిని కాపాడటం



అత్యవసరమని నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. "సత్తుపల్లిలో బిజెపి అభివృద్ధిని చూసి అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి దిగడం స్పష్టంగా కనిపిస్తోంది. కుల, మత తేడాలను ప్రేరేపిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించడం అన్యాయమని, ఇది తక్షణమే ఆపకపోతే బిజెపి కూడా చర్యలకు దిగనివ్వాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి కూడా ఈ ఘటనపై స్పందిస్తూ, రౌడీ మూకలపై తక్షణ పోలీస్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, పట్టణంలో శాంతి భద్రతను కాపాడటం అత్యవసరమని, భవిష్యత్తులో ఇలాంటి హింసాత్మక సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభుత్వ చర్యలు ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంగా చెప్పారు. ఈ విధంగా కొనసాగితే, ఖమ్మం జిల్లా కురుక్షేత్రం కావడం వలన పరిస్థితి రణరంగంగా మారుతుంది. ప్రభుత్వ సమర్థమైన, తక్షణ చర్యల ద్వారా మాత్రమే భవిష్యత్తులో శాంతిని కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, జ్వాలా నరసింహారావు, మందడపు సుబ్బారావు, ఏలూరి నాగేశ్వరరావు, నెల్లూరు బెనర్జీ, రుద్రగాని మాధవ్ ,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలోబీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బంధు

**చింతకాని,మహా:** చింతకాని మండలం నాగుల వంచ మెయిన్ సెంటర్లో ఖమ్మం టు బోనకల్ ప్రధాన రహదారిపై బీసీలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే స్థానిక ఎలక్షన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి పదవి రెండు సంవత్సరాలు గడుస్తున్న కూడా 42% రిజర్వేషన్లు కల్పించడంలో విఫలమయ్యారని, తక్షణమే 42% రిజర్వేషన్లు బీసీలుకు అమలు చేసి, ఎలక్షన్ నిర్వహించాలని బిజెపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు డిమాండ్ చేశారు.



## బెల్ట్ షాపుల్లో జోరుగా మద్యం విక్రయాలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 18 మహా :** నెలకొండపల్లి మండల కేంద్రంలోని గ్రామాలలో బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. 24 గంటలు బెల్ట్ షాపుల్లో మద్యం జరుగుతుం దడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. మద్యం తాగిన వారు విచ్చలవిడిగా వ్యవహరిస్తుం దడంతో ఆయా ప్రాంతాల్లోని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం ఇంత జరుగుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవ హరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేలకొండపల్లి మండల వ్యాప్తంగా కొత్త కొత్తూరు, నాచేపల్లి, మంగాపురం బోదుల బండ, చెన్నారం, రాయగూడెం , రాజేశ్వరపురం, పైనంపల్లి, చెరువు మాదారం, మండలం లో ఏ గ్రామాలో చూసిన మద్యం ఏరులై పారుతోంది. ఇటువైపు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ గాని పోలీసులు కానీ కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు. 24/7 మద్యం అమ్మకాలతో గ్రామాల్లో ఉండే యువత పాడైపోతున్నారని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఉండటం వలస భార్యాభర్తల మధ్య గొడవలు, వీరి పాత కక్షలు దొంగతనాలు, యాక్సిడెంట్లు యువత తాగి తాగి పిచ్చోలవుతున్న పరిస్థితి, కానీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ మాత్రం తనిఖీలు చెయ్యరు ... దాబాలలో వెతకరు.. హెూటల్లో చూడరు. అర్ధరాత్రి దాకా దాబాలు తెరిచి ఉంటాయి నెలవారి మామూలు తీసుకుంటూ తూతూ మంత్రంగా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని గ్రామాల్లో నకిలీ మద్యం విక్రయాలు జరగకుండా బెల్ట్ షాపులు లేకుండా దాబాల్లో 24/7 మద్యం విక్రయాలు జరగకుండా ప్రజల ఆరోగ్యాన్ని ఆర్థిక స్థితులను దృష్టిలో పెట్టుకొని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## బీసీ రిజర్వేషన్ సాధన బంద్ సక్సెస్

**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రం లో బీసీ 42 శాతం రిజర్వేషన్ సాదన కోసం అఖిలపక్ష ఆధ్వర్యంలో శనివారం కారేపల్లిలో రాష్ట్ర బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష నాయకులు కారేపల్లి లో ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి దుకాణాలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను బంద్ చేయించారు కారేపల్లి బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు సిపిఐఎం ఆధ్వర్యంలో కారేపల్లి క్రాస్ రోడ్డు గాంధీనగర్ సెంటర్లలో బంద్ ను నిర్వహించారు. బీసీ రిజర్వేషన్లపై గవర్నర్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నాయకులు నిరసించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు వజ్జా రామారావు, కేశగాని ఉపేందర్, తలారి దేవ ప్రకాష్, ముక్కా సీతారాములు, అన్నవరపు కృష్ణ, పాసిని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, దారావత్ భద్రు, పొలగాని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య బానోత్ హిరాలాల్, హార్షానాయక్, జూపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఘర్షణల నడుమ గర్జించిన బీసీ బంద్



- ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉప్పొంగిన ఆందోళన!
- సత్తుపల్లిలో కాంగ్రెస్-బీజేపీ ఘర్షణలతో ఉత్కంఠ
- బిజెపి మండల అధ్యక్షునిపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి
- మధిరలో సిపిఎం-బీజేపీ నేతల మధ్య చిచ్చు
- సత్తుపల్లిలో తుమ్మల , ఖమ్మంలో బిజెపి అఖిలపక్ష నేతల భారీ ర్యాలీ
- ఆర్టీసీ బస్సులు నిలిపివేత.. రవాణా స్తంభన
- వ్యాపారాలు, విద్యాసంస్థలు మూత



**ఖమ్మం బ్యూరో, మహా:** బీసీల హక్కుల కోసం పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయ ఉద్రిక్తంగా మారింది. తెల్లవారుజామున నుంచే ఆర్టీసీ బస్సులు కదలక రవాణా పూర్తిగా స్తంభించింది. వ్యాపార సముదాయాలు తలుపులు మూసుకున్నాయి. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు అన్నీ శాంతియుత నిరసనగా మూతపడ్డాయి. అయితే శాంతియుతంగా ప్రారంభమైన ఈ బంద్ కొద్ది గంటల్లోనే ఘర్షణలకు దారి తీసింది. సత్తుపల్లి, మధిర, ఖమ్మం నగరాలు రాజకీయ కసరత్తులతో ఉప్పొంగాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పిలుపునిచ్చిన ఈ ఉద్యమం ు అన్ని పార్టీలకు ఒకే వేదికలా మారినప్పటికీ, వాస్తవంగా మాత్రం పరస్పర విమర్శల వేదికగా మారిందిలి. రాష్ట్ర వ్యాప్తంగా అఖిలపక్షం మద్దతు ప్రకటించగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాత్రం కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష నేతలు ఒకరినొకరు నిలదీసుకున్నారు. ముఖ్యంగా సత్తుపల్లిలో చోటు చేసుకున్న ఘర్షణలు రాజకీయ వాతావ రణాన్ని మరింత వేడెక్కించాయి. కాంగ్రెస్ నాయకులు ర్యాలీని ముందుండి నడిపిస్తుండగా, అదే ప్రాంతంలో బంద్‌కు మద్దతు తెలపడానికి బీజేపీ కార్యకర్తలు చేరుకోవడం తో వాగ్వివాదం మొదలై భౌతికదాడికి దారి తీసింది. ఈ క్రమంలో సత్తుపల్లి బిజెపి మండల అధ్యక్షులు పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో పరిస్థితి చేజారిపోకుండా ఉండేందుకుగాను పోలీసులు అప్రమత్తమై ఇరు వర్గాల నాయకులను కార్యకర్తలను అదుపు చేశారు. మరోవైపు ఖమ్మం నగరంలో బంద్ ఉత్సాహంగా సాగింది. బీసీ జేఏసీ పిలుపుతో అఖిలపక్షం నేతలు పాత బస్టాండ్ ఎదుట భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు బీజేపీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "బీసీ రిజర్వేషన్ల పేరుతో కేంద్రం డ్రామాలాడుతోంది. మోడీకి బీసీలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే పార్లమెంట్‌లో వెంటనే బిల్లు ఆమోదింపజేసి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి," అని సవాల్ విసిరారు. అయితే ఈ బంద్‌పై ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. "అన్ని పార్టీలు మద్దతు ఇస్తే, ఈ బంద్ ఎవరిపై?" అనే ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. అయినప్పటికీ, బీసీ సంఘాలు మాత్రం తమ లక్ష్యం నుంచి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నాయి. "మా హక్కులు సాధించేవరకు పోరాటం ఆగదు," అంటున్నారు బీసీ జేఏసీ నాయకులు. బీసీ బంద్ సత్తుపల్లి పట్టణాన్ని ఉద్రిక్తంగా మార్చింది. తెల్లవారు జామునే బంద్ ప్రారంభమై, బీజేపీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహిస్తుండగా కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటూ వచ్చిన బీజేపీకి ర్యాలీలో పాల్గొనే హక్కు లేదని కాంగ్రెస్ నేతలు వాదించగా, ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వాగ్వివాదం మరింత పెరగడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది.

### ఖమ్మం నగరంలో బంద్ ప్రభావం తీవ్రం

ఖమ్మం నగరంలో పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాలు పూర్తిగా బంద్ వాతావరణంలో కనిపించాయి. బస్సులు నిలిపివేయడంతో రవాణా పూర్తిగా స్తంభించింది. బీసీ జేఏసీ పిలుపునకు అన్ని పార్టీలు మద్దతు తెలపడం విశేషం. రాయల నాగేశ్వరరావు, ఆర్‌జెసీ కృష్ణ, కూరాకుల నాగభూషణం, ఆకుల గాంధీ, సుగుణ రావు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. బంద్ విజయవంతంగా సాగిందని నేతలు ప్రకటించారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల హక్కులను సాధించేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

### భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ: శాంతియుత బంద్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీ బంద్ ప్రభావం ఘనంగా కనిపించింది. భద్రాచలం, మణుగూరు, ఇల్లందు, అశ్వారావుపేట, పాల్వంచ పట్టణాల్లో విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. బీసీ బంద్ ప్రభావం ప్రజా జీవనంపై విపరీతంగా పడింది. మెడికల్ షాపులు, అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని కార్యాలయాలు మూసివేయబడ్డాయి. కాకతీయ విశ్వవిద్యాలయం పరీక్షలు వాయిదా వేశాయి. బంద్‌కు వ్యాపార వాణిజ్య సంఘాలు మద్దతు ప్రకటించడంతో ఖమ్మం నగరం నిర్మానుష్యంగా మారింది.

## బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి

**మణుగూరు, మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా లక్ష్యాలను అధిగమించేందుకు ఒగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని డైరెక్టర్ తిరుమలరావు అన్నారు. శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించిన ఆయన పీకే ఓసి టు, పీకే ఓసి ఫోర్ గనులలో వ్యూ పాయింట్ ద్వారా జరుగుతున్న ఉత్పత్తి, ఉత్పాదకత పనులను పరిశీలించారు. అనంతరం ఏరియా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ యంత్రాల పూర్తిస్థాయి పని గంటల సామర్థ్యాన్ని వినియోగించాలని, తద్వారా ఉత్పత్తి ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు నెలకొనవన్నారు. భారీ యంత్రాలను ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తు బ్రేక్ డౌన్ కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రక్షణతో కూడుకున్న వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. సమావేశంలో



ఏరియా జిఎం దుర్గం రామచందర్, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఎస్ఓ టు జిఎం బి శ్రీనివాసచారి, ఏఎస్ఓ వెంకట రామారావు, ప్రాజెక్ట్ అధికారులు వీరభద్రరావు, శ్రీనివాస్ డీజిఎం పర్సనల్ రమేష్, ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు, డీజీఎం కే సి హెచ్ పి మదన్ నాయక్, మణుగూరు ఓసి మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ నిరసన

**చింతకాని అక్టోబర్ 18 (మహా):** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లోలి42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిసి సంఘాలు 2025 తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. బిసి సంఘాలకు మద్దతుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలపడంతో చింతకాని మండలం లో ని సీతంపేట లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొత్తపెల్లి బసవయ్య మరియు మాజీ విద్య కమిటీ చైర్మన్ నాగమల్లేశ్వరరావు కోశాధికారి లింగయ్య సీతంపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆర్థిక శాఖ నర్సింగుల చిన్న బిక్షమయ్య బూర చిన్న వీరబాబు కంచర్ల పూర్ణ అధర్యంలో ఈరోజు స్కూల్,బంద్ చేపిస్తూ...బీసీ సంఘాల వారికి మద్దతుగా నిలిచారు



FOLLOW: @ANNTELUGU
19-9-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

బీసీ రిజర్వేషన్ తిరస్కరణకు

# సత్తుపల్లి బంద్

- సత్తుపల్లి బందుకు పిలుపునిచ్చిన మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాగమయి
- బందుకు బిజెపి మినహా పలు పార్టీలు మద్దతు
- కాంగ్రెస్,బిజెపి నేతల బహాబాహి ఒకరికి స్వల్ప గాయాలు





**సత్తుపల్లి, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ దాఖలు చేసిన బిల్లును అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తిరస్కరించడానికి నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మద్దతుగా బందుకు పిలుపునిచ్చింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.భారతీయ జనతా పార్టీ మినహా బి.ఆర్.ఎస్, వామపక్ష పార్టీలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి నిరసన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాటాడుతూ రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో తెలంగాణ రాష్ట్రంలో కులగణం నిర్వహించి జనాభా ప్రాతిపదికన బీసీలు 42 శాతం రిజర్వేషన్ కు అర్హులని నిర్ధారించి శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లుకు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా కోర్టు తిరస్కరణకు కారుకులయ్యారని దుయ్యబట్టారు.బిజెపి పాలకుల మెడలు వంచి కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని తుమ్మల వ్యాఖ్యానించారు. బీసీల రిజర్వేషన్ కు మద్దతుగా సత్తుపల్లిలో ఏర్పాటుచేసిన బంద్ కార్యక్రమంలో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాంగ్రెస్,బిజెపి కార్యకర్తలు ఒకరిపై ఒకరు పరస్పర దాడికి పాల్పడ్డారు.పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను శాంతింప చేశారు.ఈ ఘటనలో బిజెపి కార్యకర్తకు స్వల్ప గాయాలయ్యాయి.

# తీవ్రగాయాలు.. మాట్లాడలేని స్థితిలో గొర్రెల కాపరి

- యువకుడినితో మాట్లాడిన పోలీసులు
- వలస వచ్చిన గొర్రెల కాపరిపై దాడి
- ఖాళీగా ఉన్న పొలంలో గొర్రెలు మేతమేశాయని చితకబాదిన వ్యక్తి
- తీవ్రగాయాలు.ప్రాణాపాయ స్థితిలో యువకుడు
- దాడి చేసే వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్




**ముదిగొండ, మహా:** బతుకుదెరువు కోసం వలస వచ్చిన గొర్రెల కాపరిపై అన్యాయంగా ఆధిపత్య కులానికి చెందిన ఓ వ్యక్తి, అహంకారంతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండలపరిధిలో పమ్మి గ్రామంలో శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలానికి చెందిన వడ్లగూడ గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు బతుకుదెరువు కోసం జీవాలతో తండ్రీ, కుమారుడు కలిసి మండలపరిధిలో పమ్మి గ్రామానికి వారం రోజుల క్రితం వలస వచ్చారు. గ్రామంలో ఓ రైతు పొలంలో గొర్రెలతో ఎరువు పెడుతూ,జీవాలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.రోజువారి దినచర్యలో భాగంగా గొర్రెల కాపర్లు,మేత కోసం గొర్రెలతో వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో గ్రామ సమీపాన ఉన్న కారం మిల్లు చెట్టు కింద భోజనం చేద్దామని గొర్రెల కాపరి(యువకుడు) కూర్చోగా పక్కనే,ఖాళీగా ఉన్న భూమిలో గొర్రెలు వెళ్లి మేత మేసాయని నేపంతో పొలం పట్టాదారుడు వడ్డె రంగారావు అనే వ్యక్తి దురుసుగా,హుటాహుటిన గొర్రెల కాపరి దగ్గరకు వచ్చి అన్యాయంగా,అహంకారంతో దారుణంగా దాడి చేయటంతో గొర్రెల కాపరికి తీవ్ర గాయాలయ్యాయి.కాపరి అస్వస్థతకు గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారము ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు గొర్రెల కాపరితో మాట్లాడి వాంగ్మూలం తీసుకున్నారు. గొర్రెల కాపరి ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో వెంటనే వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.గొర్రెలు వంట లేని భూమిలో మేత మేసినందుకు కాపరిని చితకబాదిన వడ్డే రంగారావు గ్రామంలో ప్రతి వారితో దురుసుగా ప్రవర్తిస్తారని గ్రామస్తులు చెప్తున్నారు.పటేల్ పట్వారిలా పెత్తనాన్ని తలపించే విధంగా వడ్డే రంగారావు అనాగరికంగా వ్యవహరించి చిన్న విషయానికి,సభ్యసమాజం సిగ్గుపడేలా అభం,శుభం తెలియని గొర్రెల కాపరిపై ఆవేశంతో దాడి చేయటం హేయమైన చర్యని గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేశారు. ఆటవికంగా, నిరంకుశంగా, రాక్షసత్వంతో, ప్రవర్తించి గొర్రెల కాపరిపై తీవ్రంగా దాడి చేసిన వడ్డే రంగారావుపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.ఏదైనా సమస్య ఉంటే పెద్ద మనుషులతో మాట్లాడి పరిష్కరించుకోవాలి తప్ప.చట్టాన్ని చేతిలో తీసుకొని మానవ మృగంలా గొర్రెల కాపరిపై దాడి చేసిన వడ్డె రంగారావు లాంటి వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమని,అలాంటి మూరు?న్ని జనారణ్య%శీ%కు దూరంగా ఉంచాలని పలువురు పోలీసులకు సూచించారు.

# హైకోర్టు జడ్జి దృష్టికి మణుగూరు కోర్టు సమస్యలు

**రివిటింగ్ వాల్, సిబ్బంది కొరతపై పరిష్కారం కోరిన బార్ ప్రతినిధులు**



**మణుగూరు, మహా :** ఓల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు సమీక్షా సమావేశం నిమిత్తం కొత్తగూడెం వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టు పోలియో జడ్జి జె. శ్రీనివాసరావును మణుగూరు బార్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మణుగూరు కోర్టులో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రివిటింగ్ వాల్ నిర్మాణం చాలా కాలంగా పెండింగ్‌లో ఉందని, కోర్టు సిబ్బంది కొరత కారణంగా న్యాయవ్యవహారాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వీటిని త్వరితగతిన పరిష్కరించాలంటూ విజ్ఞప్తి చేశారు. హైకోర్టు న్యాయమూర్తి జె శ్రీనివాసరావు స్పందిస్తూ సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గురు కృష్ణ, గొడిశాల వెంకటరత్నం, మధుసూదన్, చిర్రా సరస్వతి, పద్మవతి, అంకం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి - సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0



**మణుగూరు, మహా:** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా డిజిటల్ సాధికారత పెంపుదలకు దిశగా చేపట్టిన డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా సింగరేణి సంస్థ, సిఎంపిఎఫ్ఓ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో పెన్షనర్ల కోసం ప్రత్యేక అవగాహన క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు ఏరియా డీజీఎం పర్సనల్ కలగల రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డు కలిగినవారు తమ అండ్రాయిడ్ మొబైల్ ద్వారా మొబైల్ అప్లికేషన్ సాయంతో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించుకోవడం సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మణుగూరు ఏరియాలో ఈ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నవంబర్ 19, 2025న నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# బంధు లో పాల్గొన్న అఖిల పక్ష నాయకులు



**అశ్వాపురం. మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం కాంగ్రెస్, సిపిఐ పార్టీల నాయకులు మండల కేంద్రంలోని మణుగూరు– కొత్తగూడెం ప్రధాన రహదారి పై బైఠాయించి మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న బిల్లు ఆమోదానికి చర్యలు తీసుకోవడం లేదని, వాళ్ళు రాష్ట్రంలో “సై” అంటూనే ఢిల్లీలో “నై” అంటున్నారని, ఏది ఏమైనా బీసీ రిజర్వేషన్లు అమలయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల తో కలిసి పోరాటం చేస్తుందని అన్నారు





# సిమెంట్ తక్కువ మోసం ఎక్కువ

- ప్రతిష్ఠాత్మక ఇంధిరమ్మ ఇల్లు పథకం పేరు చెడగొడుతున్న కేటుగాళ్లు
- నిర్మాణంలో లోపాలు, నాణ్యత సమస్యలు
- ప్రజల ఆగ్రహం - ప్రభుత్వ చర్యల డిమాండ్
- ప్రభుత్వ పథకం నాణ్యతపై ప్రజల్లో తీవ్ర విమర్శలు

**అశ్వారావుపేట,మహా :** ప్రభుత్వం పేదలకు గూడు కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఇంధిరమ్మ ఇల్లు పథకం, వేదాంతపురం గ్రామంలో ప్రజల్లో ఆగ్రహానికి కారణమైంది. కేవలం కిటికీ ఎత్తు వరకు మాత్రమే నిర్మించిన ఇల్లులో నాణ్యతా లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇసుక ఎక్కువగా, సిమెంట్ తక్కువగా వాడటంతో గోడలు ఎర్రగా ఇసుక రంగులో మెరుస్తున్నాయి. యజమాని దాది కాంతమ్మ తెలిపిన ప్రకారం, నిర్మాణం మొదలైన కొద్ది రోజుల్లోనే గోడ రంగు మారడం గమనించారట. సిమెంట్ తగినంతగా వేసారా అని అడిగితే, కొంతకాలం తర్వాత మామూలుగా మారుతుందని చెప్పారు. కానీ, ఎన్ని రోజులు గడిచినా గోడ ఇసుక గోడలా ఉన్నట్టే ఉంది అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

### నిర్మాణంలో నిర్లక్ష్యం....

ప్రభుత్వం సూచించిన సిమెంట్-ఇసుక నిష్పత్తి పాటించకపోవడమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. పనులపై ఎటువంటి పర్యవేక్షణ లేకుండా, కాంట్రాక్టర్లు తమ సొంతంగా నాణ్యత తగ్గించారని వారు ఆరోపిస్తున్నారు.

### ఇల్లు కంటే ప్రమాదం ఎక్కువ

నిర్మాణం పూర్తికాకముందే ఈ సమస్యలు బయటపడటంతో ప్రజల్లో భయం పెరిగింది. ఇల్లు కట్టమన్నారు కానీ గోడలు ఇసుకలా కనిపిస్తున్నాయి. ఇలాంటి ఇల్లు పూర్తి చేస్తే, పేదల ప్రాణాలకు ప్రమాదం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వం స్పందించాలి..

గృహనిర్మాణ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి బాధ్యత వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది ఒక్క ఇల్లు కాదు, మొత్తం పథక నాణ్యతపై ప్రశ్నలు వచ్చాయని వారు పేర్కొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే



**కొత్తగూడెం టౌన్, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారులు గొల్లపల్లి దయానందరావు, రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలని డిమాండ్ తో శనివారం జరిగిన రాష్ట్ర వ్యాప్త బందులో భాగంగా కొత్తగూడెంలో భారతరత్నం అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారికి పూర్తి సంఘీభావాన్ని మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ఐక్యత వర్ధిల్లాలి అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ సూపర్ బజార్ సెంటర్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శనను నిర్వహించారు. భారతరత్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా శాస్త్రీయంగా నిర్వహించిన సమగ్ర సామాజిక ఆర్థిక సర్వేలో వెనుకబడిన తరగతుల జనాభా శాతం 56.33 శాతం ఉన్నదని నివేదికలు సమర్పించారని అందువలన జనాభా దామాషా ప్రకారంగా వారికి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం న్యాయ పరమైనదని న్యాయస్థానాలు న్యాయమూర్తులు కూడా ఈ విషయాన్ని సామాజికమైన అంశం గా భావించి అనుకూలమైన తీర్పునివ్వాలని విజ్ఞప్తి చేశారు. న్యాయపరమైన ఈ డిమాండ్ కు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం పూర్తి సంఘీభావాన్ని మద్దతును తెలియజేస్తున్నదని భవిష్యత్తులో భావ సారూప్యత గల అన్ని సంఘాలను కలుపుకొని ఈ డిమాండ్ ను నెరవేర్చే వరకు ఉద్యమాన్ని చేపడతామని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ హెచ్చరించారు. ఈ సంఘీభావ కార్యక్రమంలో గొల్లపల్లి దయానందరావు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ లతోపాటు, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చింతల చెరువు గిరీశం, మాజీ జెడ్పిటిసి గిడ్ల పరంజ్యోతి రావు, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు అపరబాలు అల్లి శంకర్, వరప్రసాద్, పెయింటర్ ప్రకాష్, కుడిక్యాల సమ్మయ్య, పల్నాటి సమ్మయ్య, సీతారాం, జాన్, సామ్యూల్, నాగరాజు తదితరులతో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆకుల నాగేశ్వర్ గౌడ్, భూపతి శ్రీనివాస్, మల్లెల రామనాథం, గుమలాపురం సత్యనారాయణ, పితాని సత్యనారాయణ, బండి రాజు గౌడ్, కొదుమూరి సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, భూపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



భద్రతా నియమాలు బేఖాతర్
అక్రమ తయారీ నుండి నకిలీ డిస్కౌంట్ల వరకు...
ప్రజారోగ్యంతో చెలగాటం!
శివకాశి నుండి వీధుల వరకు...
నిషేధిత బేరియం దందా!
హై-రిస్క్, హై-ప్రాఫిట్...
కోర్టు ఆదేశాలు గాలికే!
పర్యావరణ పరిరక్షణ ముసుగులో కాలుష్యపు కుట్ర!
70% డిస్కౌంట్ మాయ..
ఆకాశాన్నంటే ధరలు
చిల్లర వ్యాపారుల 300% లాభం!
నివాసాల మధ్య పేలుడు పదార్థాల నిల్వ...
ప్రాణాలకు పెను ప్రమాదం!

# దీపావళి బాంబుల దందా

**ఖమ్మం బ్యూరో, మహా:** దీపావళి అంటే దీపాల వెలుగులు, టపాసుల సందడి. కానీ ఈ సంబరం వెనుక వేల కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం, చట్టాలను తుంగలో తొక్కే చీకటి దందా దాగి ఉంది. ఈ టపాసుల దందాలో తయారీ కేంద్రాల నుంచి మన వీధుల వరకు అడుగడుగునా అక్రమాలు, విష రసాయనాల వాడకం, పన్ను ఎగవేతలు, కళ్లు చెదిరే డిస్కౌంట్ పేరుతో భారీ మోసాలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా, అక్రమార్కులు ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారు. ఈ గుత్తాధిపత్యం వల్ల వినియోగదారుడు మోసపోతున్నాడు, ఆరోగ్యం పణంగా పెడుతున్నాడు.

## టపాసుల్లో విషపు రసాయనాల గుట్టు

భారతదేశ టపాసుల రాజధానిగా పిలిచే శివకాశి చుట్టుపక్కల ప్రాంతాల్లోనే అత్యంత ప్రమాదకరమైన అక్రమాలు జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు స్పష్టంగా బేరియం, సీసం, ఆర్సెనిక్ వంటి విషపూరిత భారీ లోహాలను టపాసుల్లో వాడటం నిషేధించింది. కానీ, టపాసుకు నిండు ఆకుపచ్చ రంగు రావడానికి, ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి తయారీదారులు ఇప్పటికీ బేరియం నైట్రేట్‌ను గుట్టుగా వాడుతున్నారు. తనిఖీలలో దొరకకుండా ఉండేందుకు, ప్యాకెట్లపై పదార్థాల జాబితాలో ఈ విష రసాయనాల పేరును రహస్యంగా దాచిపెడుతున్నారు.

## భద్రతకు తిలోదకాలు

లైసెన్స్ లేని వేలాది తయారీ యూనిట్లు కనీస భద్రతా నియమాలు పాటించడం లేదు. శిక్షణ లేని కార్మికులతో టపాసులు తయారు చేయిస్తున్నారు. రసాయనాలను సరిగా కలపకపోవడం, పేలుడు పదార్థాలను అస్తవ్యస్తంగా నిల్వ చేయడం వల్లే తరచూ భారీ అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

## జనావాసాల మధ్యే పేలుడు నిల్వలు

చట్టం ప్రకారం టపాసుల నిల్వ కేంద్రాలు జనావాసాలకు దూరంగా, సురక్షితమైన ప్రదేశంలో ఉండాలి. కానీ, వ్యాపారులు ఈ నియమాలను ఉల్లంఘిస్తున్నారు. కొందరు కేవలం తాత్కాలిక లైసెన్స్ ఒక చోట తీసుకుని, టపాసులను మాత్రం నివాస ప్రాంతాల మధ్య, ఇరుకు బజార్లలోని అక్రమ గోదాములలో దాచి ఉంచుతున్నారు. గతంలో ఖమ్మం జిల్లాలో జరిగిన అనేక ప్రమాదాలకు ఈ 'మృత్యు గోదాములే' ప్రధాన కారణం.

## 70% డిస్కౌంట్ మాయ

ఖమ్మం జిల్లా మార్కెట్‌తో సహా దేశవ్యాప్తంగా వినియోగదారులను ఆకర్షించే 40% నుంచి 80% డిస్కౌంట్‌ల వెనుక భారీ ఆర్థిక మోసం ఉంది.

## కృత్రిమ ఎమ్మార్పీ

తయారీదారులు రూ. 100 ఉత్పత్తి వ్యయం ఉన్న టపాసులపై 5 నుంచి 10 రెట్లు (రూ. 500 నుంచి రూ. 1,000) అధికంగా గరిష్ఠ చిల్లర ధర ముద్రిస్తారు. చిల్లర వ్యాపారులు ఈ కృత్రిమ ఎమ్మార్పీపై 60% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటిస్తారు. ఉదాహరణకు, రూ. 1000 ఎమ్మార్పీ ఉన్న వస్తువును రూ. 400కే అమ్ముతారు. ఈ లెక్కన వ్యాపారికి నష్టం ఉండదు, పైగా 300% వరకు లాభం ఆర్జిస్తాడు. అంతేకాదు, అక్రమంగా తరలించే టపాసులపై జీఎస్టీ లేదా ఇతర పన్నులు కట్టడం లేదు. ఈ పన్ను ఎగవేత లాభం కూడా ధరల వ్యత్యాసాన్ని పెంచి వ్యాపారుల జేబుల్లోకి వెళ్తోంది.

## గ్రీన్ క్రాకర్స్' ముసుగులో కాలుష్యపు కుట్ర

కాలుష్యంపై సుప్రీంకోర్టు కఠినంగా వ్యవహరించడంతో 'గ్రీన్ క్రాకర్స్' అనే కొత్త మార్కెట్ వచ్చింది. ఇందులోనూ అక్రమాలు జరుగుతున్నాయి. సాధారణ, ఎక్కువ కాలుష్యం చేసే టపాసులపై 'ఎకో-ఫ్రెండ్లీ' 'గ్రీన్ క్రాకర్స్' అనే నకిలీ లేబుళ్లు అంటించి అమ్ముతున్నారు. కొన్నిచోట్ల నకిలీ నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ లోగోలు, క్యూఆర్ కోడ్‌లను కూడా వాడుతున్నారు.

## నామమాత్రపు తనిఖీలు

పేలుడు పదార్థాలను పర్యవేక్షించే పీసో సంస్థలో సిబ్బంది కొరత కారణంగా అక్రమ నిల్వ కేంద్రాలపై నిఘా ఉంచడం కష్టం అవుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఈ దందా జరుగుతున్నప్పటికీ, అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి, ముడుపులు పుచ్చుకుంటున్నారు తప్ప, ప్రభుత్వానికి రావాల్సిన భారీ ఆదాయం, ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు, ఈ అక్రమ తయారీ, నిల్వ, ధరల మోసం సామాన్యుడి జేబుకు చిల్లు పెట్టడమే కాక, ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోంది.

# బిసి బంద్‌లో విలన్ ఎవరు?

- అన్ని రాజకీయ పార్టీలు బి.సి లకే మద్దతు ...!
- బి.సి.బందు ఎవరిపైన...?
- బంద్ వలన ఎవరికి ప్రయోజనం...?
- అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజానీకం
- గందరగోళంలో సాధారణ ప్రజలు

**దమ్మపేట , మహా:** సాధారణంగా ఆందోళనలు చేసినా ,నిరసనలు చేపట్టినా లేదా దశల వారీ ఉద్యమాలు చేపట్టినా ఎవరో ఒకరు విలన్ అనే ప్రతివాది ఉంటేనే ఆ కార్యక్రమం వందశాతం సఫలీకృతం అవుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. మరి శనివారం జరిగిన బి.సి బంద్ కార్యక్రమంలో విలన్ పాత్రలో ఎవరున్నారు..? బంద్ ఎవరిపైన...? ఎందుకోసం ...? దీని వలన ప్రయోజనం ఎవరికి...? అనే అంశాలను ఒక సారి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉంది.

## అపహాస్యం ...?

రాష్ట్రంలో శనివారం జరిగిన బి.సి.బంద్ సఫలం ...అయ్యిందా..? లేక విఫలం అయ్యిందా...? అంటే సమాదానం లేదనే చెప్పాలి. ఒక విలన్ పాత్ర లేనిదే ....హీరో పాత్ర లేదనేది ఎంత చక్కని పోలికో....ఇప్పుడు చర్చించుదాం. అధికార కాంగ్రెస్ పార్టీ బి.సి. జనాబా దామాషా ప్రకారం కులగణన ద్వారా లెక్కలు తేల్చి బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని గత రెండు నెలల క్రితమే అసెంబ్లీలో తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. అది ఆమోదం పొంది రాష్ట్ర గవర్నర్ , భారత రాష్ట్రపతి వద్ద ఆమోదానికి తిరస్కరించబడిందనే విషయం కూడా ప్రతిరోజూ వార్త లలో వచ్చే సారాంశమే. ఈ నేపథ్యంలో నే గత రెండు నెలలుగా బి.సి. రిజర్వేషన్ ల అంశంపైనే వివివిధ రాజకీయ పార్టీలు ,కుల సంఘాలు ,మీడియా లు ఎవరి వాదనలు వారే చేస్తూ రాష్ట్రం మొత్తం బి.సి వాదనతో అతలాకుతలం గా మారింది. ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీ వాదన ప్రకారం కులగణన లెక్కల ప్రకారం అసెంబ్లీలో బిల్ పాసైనప్పుడు బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ లపై గవర్నర్ ఆమోదం తెలపాల్సిందే అంటున్నారు. లేదా జి.వో నంబర్ 9 ప్రకారం గా చూసినా బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని ఆలోచన చేసినట్లు సమాచారం.

మరి కేంద్ర ప్రభుత్వం ఆలోచన ప్రకారం మొత్తం జనాభా లో అన్ని రిజర్వేషన్లు కలిపి 50శాతం పరిది దాటకూడదనే సూచిస్తున్నారు. ఈ విషయమై హైకోర్టు లు ,సుప్రీం కోర్టులు అంటూ ప్రభుత్వాలు తాత్సారం చేస్తున్నాయనడంలో సందేహం లేదు. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీతో

## ఉధృతం..

ఇంతవరకు బాగానే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ కావడంతో బి.సి వర్గాలలో మరింతగా బిసి వాదం అయస్కాంతం లా అతుక్కుపోయింది. లోకల్ ఎన్నికలతో రాజకీయం లోకి రావచ్చు ననే ఆశాభావం బిసిలలో నాటుకుంది..ఇంతలోనే ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి బిసి రిజర్వేషన్ ల ప్రక్రియ పై కోర్టు ను ఆశ్రయించారు. అదికాస్తా స్టే విదించడంతో అధికార కాంగ్రెస్ పార్టీ అయోమయంలో చిక్కుకుంది.

## బిసి సంఘాలు తెరపైకి

ఈ నేపథ్యంలో బి.సి సంఘాల నేతలు తెరపైకి వచ్చి రాజకీయ రంగు పులుముకున్నారు. ప్రతిరోజూ ఎవరికి వారే యమునా తీరులా మీడియా ల ద్వారా తమ ఉత్సాహాన్ని ,ఆవేదనను వ్యక్తం చేశారు. చివరికి రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు.

## ఎవరి ప్రయోజనాలు ఎంతెంత...?

రాష్ట్ర బంద్ కైతే పిలుపు ఇచ్చారు .బాగానే ఉంది గానీ ఇందులో రాజకీయ పార్టీల జోక్యంతో బంద్ కాస్తా అపహాస్యంగా మారిందని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. అన్ని బి.సి సంఘాలు ఏకమైతే రాజకీయ నాయకుల మద్దతు ఏ మేరకు అవసరం ఉంటుందనేది ఆలోచన చేయకుండా మద్దతు ను స్వీకరించారు. ఒకరు బిఆర్ ఎస్ ను ఆశ్రయిస్తే ,మరొకరు అధికార పక్షాన్ని కోరుకున్నారు. మరొకరు వామ పక్షాలను ఆశ్రయించారు. ఇదంతా ఆలోచించిన కేంద్ర ప్రభుత్వం బి.సి మైనారిటీ లకు కూడా ఇందులో రిజర్వేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున బి.జె.పి కూడా బి.సిలకే మద్దతు ప్రకటించారు. ఇందులో ఏ పార్టీకి ఎంతెంత ప్రయోజనాలు చేకూరుతాయో ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉంది.

## ఎవరికోసం ... ఎందుకోసం... ఏ పార్టీ కోసం..బంద్...?

న్యాయ స్థానాలు స్టే ఇచ్చినందుకు బంద్ చేస్తు న్నారా....? గవర్నర్ ఆమోదం తెలపలేదని బంద్ కు పిలుపునిచ్చారా...? కేంద్రం ఆమోదించలేదనా....? లేక అధికార పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేయలేదనా...? లేక ఆనాడు బిఆర్ ఎస్ పార్టీ బి.సిల రిజర్వేషన్లు పట్టించుకోలేదనా...? ఎందుకు బంద్...? ఏమి లాభం చేకూరింది...? సామాన్య ప్రజలకు అర్ధంగాని ప్రశ్న. అన్ని రాజకీయ పార్టీలు కూడా బంద్ లో పాల్గొని బి.సి. బంద్ కు మద్దతు ఇస్తుంటే....ప్రశ్న ఎవరిపైన ...? ఎందుకోసం..? సమాదానం చెప్పేవారెవరు...? అందరి పార్టీల కండువాలు కనిపించడంతో సామాన్య ప్రజలు గందరగోళ పరిస్థితితులు చూడాల్సి వచ్చింది. అసలు సమస్యలను ప్రక్కన పెట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలతో ఆటలాడుతున్నాయనడంలో ప్రజలు మరొకసారి మోసపోయారని తేటతెల్లమైందనడంలో అతిశయోక్తి లేదు..మరి సర్పంచ్ ఎన్నికల పరిస్థితి ఏమిటి...?